స్వయంభూ శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, జూన్ 17 : మండల కేంద్రం లోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున స్వయంభువుడికి పంచామృత అభిషేకాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజలు చేశారు. అనంతరం స్వామి వారిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ పూలతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ రెనోవేషన్ కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వయంభువుడు



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

దేవునిగుట్ట తండాలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, జూన్ 17 : మండలంలోని దేవునిగుట్టతండాలో గల వేంకటేశ్వరస్వామి మహా క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీదేవి, భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం కనుల పండువగా నిర్వహించారు. మహా క్షేత్రం షష్ఠమ వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు దేవదేవుని కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వెంపటి గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పీటలపై కూర్చొని శ్రీనివాసుని కల్యాణాన్ని జరిపించారు. వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. కల్యాణానికి ముందు దేవతామూర్తులకు చక్రస్నానం జరిపించి ఉదయం నిత్యార్చన, తోమాల సేవ, అనంతరం ఉత్సవ మూర్తులను స్నపన మండపం వద్దకు తోడ్కొని వచ్చి పాలు, పెరుగు, తేనె, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, చూర్ణ గంధోత్సవం నిర్వహించారు. ఆ తర్వాత కోనేటిలో చక్రస్నానం జరిపించారు. కోనేరును పరిశీలించిన ఎమ్మెల్యే ఇక్కడి విశిష్టతను ఎండోమెంట్ అధికారులకు వివరించి తగిన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి : బీఆర్ఎస్

తుంగతుర్తి, జూన్ 17 : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 పథకాలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు ఇస్తామన్న ప్రభుత్వం ఉపాధి హామీ, ఆశ, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అధికారుల పాలన తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య అధికారులను సమాయత్తం చేయాలని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవికుమార్, తునికి సాయిలు, మల్లెపాక వెంకన్న పాల్గొన్నారు.

చివ్వెంల : ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు, దుర్గం ప్రభాకర్

'దేశ క్షేమం కోసం ప్రార్థన చేయడం అభినందనీయం'

చివ్వెంల/బొడ్రాయిబజార్, జూన్ 17 : భారత దేశ క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయడం అభినందనీయమని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బీబిగూడెంలో పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశ క్షేమం కోసం ప్రత్యేకంగా సోమవారం ఏర్పాటు చేసిన ప్రార్థనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని క్రైస్తవులు ప్రార్థనలు చేయడం ఆదర్శనీయమన్నారు. క్రైస్తవులు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. పాస్టర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఐ.గాబ్రియేలు, నియోజకవర్గ అధ్యక్షుడు జలగం జేమ్స్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జాన్‌పాల్, కోశాధికారి ఆర్.స్వర్జన్ రాజు, సాస్టర్ విజయరాజు, సైదానాయక్, శామ్యూల్, అనిల్ పాల్గొన్నారు.

గుంతల దారితో గిరిజనుల అవస్థలు

- బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.95 కోట్లు మంజూరు చేసిన బీఆర్ఎస్ సర్కారు
- రెండు సార్లు శంకుస్థాపన చేసినా ప్రారంభం కాని పనులు

బురదమయంగా ముసొడ్డుతండా రోడ్డు

నేరేడుచర్ల, జూన్ 17 : మండలంలోని పలు గ్రామాల రహదారులు చిన్న వర్షానికే చిత్తడిగా మారి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పలు రహదారులు గుంతలు పడి బురదమయంగా తయారయ్యాయి. అయితే.. దేవుడు కరుణించినా పూజారి కరుణించడు అన్న చందంగా ఉన్నది పుల్లంబండ తండాకు వెళ్లే రహదారి పరిస్థితి. ఈ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైనా పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

మండలంలోని పుల్లంబండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రామకృష్ణ తండా, ముసొడ్డు తండాకు రోడ్డు లేక అనేక సంవత్సరాలుగా గిరిజనులు అవస్థలు పడుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించిన అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కేసీఆర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బీటీ రోడ్డు మంజూరు చేయించారు. మిర్యాలగూడ – కోదాడ ప్రధాన రహదారిలోని రామగిరి నుంచి ముసొడ్డు తండా వరకు 3.20 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.1.95 కోట్లు మంజూరు చేయించారు. టెండర్లు పూర్తి చేసి అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన కూడా చేశారు. ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ప్రజాప్రతినిధులు మళ్లీ శంకుస్థాపన చేశారు. కానీ.. ఇప్పుడైనా రోడ్డు పూర్తవుతుందని ఆశపడ్డ ఆ గిరిజన ప్రజలకు నిరాశే మిగిలింది. శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. దీంతో చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీళ్లు నిలిచి నడవలేని దుస్థితి నెలకొంది. బురద గుంతల వల్ల రాత్రి సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది కిందపడి గాయాలపాలయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రహదారి నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గుంతలమయంగా మారిన ముసొడ్డు తండాకు వెళ్లే రహదారి

మా గ్రామానికి రోడ్డు పోయండి

గుంతల రోడ్డులో ప్రయాణం చెయ్యలేక నానా అవస్థలు పడుతున్నాం. ఎంతో మంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకునే వారే లేరు. ఎన్నికల సమయంలో మా ఓట్ల కోసం వచ్చి వెళ్తారే తప్ప.. మా గోసను మాత్రం పట్టించుకోరు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలి.

– సపావత్ శ్రీనునాయక్, ముసొడ్డుతండా

శంకర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకులకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట రూరల్, జూన్ 17 : ఇటీవల కడుపు నొప్పితో ఆపరేషన్ చేయించుకున్న బీఆర్ఎస్ పార్టీ పిల్లలమర్రి గ్రామ నాయకులు దాసరి సత్తయ్య, దాసరి శంకర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పీటీసీ జీడి భిక్షం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సైదులు, శ్రీను, లచ్చయ్య, పూర్ణయ్య, వెంకన్న, భిక్షం, లింగయ్య ఉన్నారు.

ఉపాధి హామీ మూడో విడుత సామాజిక తనిఖీ

నాగారం, జూన్ 17 : మండలంలోని వర్ధమానుకోట, నాగారం బంగ్లా, శాంతినగర్ గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గాను ఉపాధి హామీలో చేపట్టిన పనులు, పని చేసిన కూలీల వివరాలను తెలుసుకొని సామాజిక తనిఖీ నిర్వహించినట్లు ఏపీఓ రవికుమార్ తెలిపారు. గ్రామంలో ఉపాధి కూలీలు చేసిన పనులపై సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించి అవకతవకలపై గ్రామ సభలో చదివి వినిపించారు. ఏపీఓ పిట్టల రవి, ఈసీ ముక్కంటి, ఎస్ఆర్‌పీ సాంబయ్య, టీఏలు, డీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్ధమానుకోటలో గ్రామసభ నిర్వహిస్తున్న ఎస్ఆర్‌పీ సాంబయ్య

ముస్లింల సామూహిక ప్రార్థనలు

నేరేడుచర్ల, జూన్ 17 : త్యాగానికి ప్రతీకగా నిర్వహించే బక్రీద్ వేడుకలను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ముస్లింలు ఉదయాన్నే స్థానిక ఈద్గాహ్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మిత్రులు, వ్యాపారులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గరిడేపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మత పెద్దలు బోధనలు వినిపించారు. పొనుగోడు గ్రామంలో ప్రార్థనల అనంతరం మెదక్ జిల్లాలో జరిగిన ఘటనకు కొద్ది సేపు నిరసన వ్యక్తం చేశారు.

కోదాడ : పట్టణంలోని సాలార్జంగ్‌పేట ఈద్గాహ్ మైదానంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. అనంతరం పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషాదీ ఆధ్యాత్మిక భావాలను బోధించారు. ఇస్లాం సిద్ధాంతం ప్రకారం అందరూ సమైక్యతను, సహోదర భావాన్ని అనుసరించాలని సూచించారు.

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు వట్టి ఖమ్మంపహాడ్, వల్లభాపురం, గుంజూరు, జి.తిరుమలగిరి గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు బక్రీద్ శుభాకంక్షలు తెలుపుకొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఖురాన్‌ను చదివి వినిపించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పేదలకు ధాన ధర్మాలు చేశారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఈద్గాహ్ వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా అబ్దుల్ అహద్ బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సీనియర్ నాయకులు గుండగాని రాములుగౌడ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని ఈద్గాహ్‌లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇస్లాం మతం ప్రపంచానికి శాంతిని, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిందని మత పెద్దలు తెలిపారు. బక్రీద్ పండుగ ప్రతి మనిషిలో సోదర భావాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు.

కోదాడ రూరల్ : మండలంలోని గుడిబండ, చిమిర్యాల, దోరకుంట, రెడ్లకుంట, గణపవరం, కాపుగల్లు గ్రామాల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. తమ పూర్వీకుల సమాధుల వద్ద పూలు చల్లారు.

పెన్‌పహాడ్ : త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య అన్నారు. సోమవారం ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతారం, గాజుల మల్కాపురం, పొట్లపహాడ్, దోసపహాడ్, పెన్‌పహాడ్ తదితర గ్రామాల్లో ఈద్గాహ్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సూర్యాపేటలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కోదాడలోని ఈద్గాహ్ వద్ద సామూహిక ప్రార్థనలు



ఆత్మకూర్(ఎస్) : ఏనుబాముల వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నూతనకల్‌లో ప్రత్యేక పార్థనలు చేస్తున్న ముస్లింలు

కోదాడ రూరల్ : సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్ దర్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు

సూర్యాపేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానికులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి గుగులోతు పద్మ, భర్త: భీల్యా గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తుంగతూర్తి, రావులపల్లి X రోడ్డు తండ గ్రామపంచాయితి బోర్డు పరిధిలోని ఇ.నెం. 1-16 గల దాని విస్తీర్ణం: 241 చ.గ.లు సరియగు 201.50 చ.మీ.లు పైకప్పు ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణం: 232 చ.అ.లు మరియు పై కప్పు ఏ.సి.షీట్స్ కట్టుబడి విస్తీర్ణం: 230 చ.అ.లు గల ఇంటికి హద్దులు: ఉత్తరము: గుగులోతు గోవింద్ ఇల్లు, దక్షిణం: సి.సి.రోడ్డు, తూర్పు: గుగులోతు దేవా ఇల్లు, పడమర: గుగులోతు శంకర్ ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి మొరిగాడ్డుల చంద్రకళ, భర్త: వెంకన్న గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తిరుమలగిరి, గ్రామపంచాయితీ బోర్డు వెలిశాల, వెలిశాల గ్రామ శివారులో గల ఇల్లు ఇంటి నెం. 5-125 గల దాని భాగము విస్తీర్ణము: 242.0 చ.గ.లు, సరియగు 202.34 చ.మీ.లలో కట్టుబడి విస్తీర్ణము: 100.00 చ.అ.లు ఆర్.సి.సి. తో నిర్మించబడినట్టి ఇల్లు ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: గడ్డం సత్తయ్య గారి ఖాళీస్థలము, దక్షిణము: రోడ్డు, తూర్పు: మొగిగాడ్లు వెంకన్న గారి ఖాళీ స్థలము, పడమర: 18 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి బోడ ప్రశాంత్, తండ్రి: యాదగిరి గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని, నందాపురం శివారునందు గల ఇల్లు ఇంటి నెం. 1-28 గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణం: 178.00 చ.గ.లు, సరియగు 148.83 చ.మీ.లలో ఆర్.సీ.సీ. కట్టుబడి విస్తీర్ణము 100.00 చ.అ.లు, నిర్మింపబడినట్టి ఇల్లు నందాపురం రెసిడెన్షియల్ ఏరియాలో ఉండి ఈ దిగువ హద్దులు కలిగి యున్నది. హద్దులు: ఉత్తరము: 12 అడుగుల రోడ్డు, దక్షిణము: నాలకపల్లి బిక్షమమ్మ గారి ఇల్లు, తూర్పు: కోక ఎల్లయ్య గారి ఇల్లు, పడమర: ఎర్ర నర్సయ్య గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి భూక్య యాకూబ్, తండ్రి: మంగ్యా గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిస్ డిక్షన్‌లోనూ, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తుంగతూర్తి, రావులపల్లి X రోడ్డు తండ గ్రామపంచాయితి బోర్డు పరిధిలోని ఇ.నెం. 2-26 గల దాని విస్తీర్ణం: 330 చ.గ.లు సరియగు 275.92 చ.మీ.లు పైకప్పు ఏ.సి. షీట్స్ కట్టుబడి విస్తీర్ణం: 289 చ.అ.లు గల ఇంటికి హద్దులు: ఉత్తరము: భూక్యా బిచ్చా ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రఘునందనాచారి ఇల్లు, పడమర: బాట.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS,** ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

- న్యాయం చేయాలని మృతుడి బంధువుల రాస్తారోకో.. ఉద్రిక్తత

రోడ్డుపై కంప వేసి రాస్తారోకో చేస్తున్న మృతుడి బందువులు

ఉపేందర్ (ఫైల్)

మోతె, జూన్ 17 : మండలంలోని తుమ్మలపల్లి గ్రామం వద్ద ఆదివారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ (32) తాపీ మేస్త్రీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, ఆదివారం రాత్రి పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా.. గ్రామ సమీపంలో ఉర్గుగొండ గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఉపేందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ వెనుక కూర్చున్న నవిలె నవీన్‌కు గాయాలయ్యాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. కాగా, ప్రమాద కారకులను పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి బంధువులు, గ్రామస్తులు సోమవారం పోలీస్‌స్టేషన్ వద్ద సూర్యాపేట – ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దాదాపు గంటపాటు ఆందోళన చేపట్టడంతో వాహనాలు నిలిచిపోయాయి.

దాంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సూర్యాపేట డీఎస్పీ రవి, సీఐ రామకృష్ణారెడ్డి, నడిగూడెం, మునగాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులతో చర్చించారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

నేడు పెన్‌పహాడ్ మండల సర్వసభ్య సమావేశం

పెన్‌పహాడ్, జూన్ 17 : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

బైకును ఢీకొట్టిన కారు.. ఇద్దరికి తీవ్ర గాయాలు

కోదాడ రూరల్, జూన్ 17 : పట్టణంలోని శ్రీరంగాపురం యూ టర్న్ వద్ద సోమవారం బైకును కారు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ పట్టణానికి చెందిన బాలురు మనోజ్, సోయల్ స్కూటీపై వెళ్తూ శ్రీరంగాపురం వద్ద యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో బైపాస్ రోడ్డు నుంచి వచ్చిన కారు ఢీ కొట్టింది. దాంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా

- ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

నేరేడుచర్ల, జూన్ 17 : దేశంలో, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ముందుకు వెళ్తుందని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. పేదలు బతుకలేని విధంగా ధరలు పెంచుతూ ఉన్నత వర్గాలకు మేలు చేస్తున్నదని విమర్శించారు. కుల, మతాలు లేని సమాజం కావాలంటే విప్లవ పోరాటాలే శరణ్యమని, ఈ పోరాటంలో మాస్‌లైన్ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. అనంతరం సీపీఐకి చెందిన పలువురి మాస్‌లైన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొ